ఫీజు బకాయిల దెబ్బకు డిగ్రీ పరీక్షల వాయిదా

- వర్సిటీకి పరీక్ష ఫీజులు చెల్లించని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు
- కేయూ సెమిస్టర్ పరీక్షలపై కొన్నిరోజులుగా తర్జనభర్జనలు
- రేపు పరీక్షలనగా వాయిదాతో విద్యార్థుల హైరానా
- మళ్లీ షెడ్యూల్ కోసం ఎదురుచూపు 3

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 1

జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 20 ఏప్రిల్ 2025



హనుమకొండలో జరిగిన ఆదివాసీ కాంగ్రెస్ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

బీజేపీ తీరు దేశానికే ప్రమాదకరం

ఆ పార్టీ మతతత్వ ఆగడాలు హద్దులు దాటాయి..

- ప్రజాస్వామ్య విలువలను మంటగలుపుతోంది
- రాజ్యాంగాన్నే మార్చే దుస్సాహసం చేసింది
- రిజర్వేషన్ల రద్దుకు సైతం ప్రధాని మోదీ కుట్రలు
- దేశ ప్రజల పక్షాన రాహుల్‌గాంధీ పోరాడారు
- బీసీ, ఎస్సీ, ఎస్టీల ఐక్యతోనే బీజేపీకి ముకుతాడు
- ఆదివాసీ కాంగ్రెస్ సమ్మేళనంలో మంత్రి కొండా సురేఖ

3

జేఈఈ మెయిన్స్‌లో ఎస్ఆర్ ప్రభంజనం

- 15 మంది విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంకులు
- నాగసిద్ధార్థకు 5వ ర్యాంకు, మరో ఐదుగురికి 100 లోపు..

3



నాగసిద్ధార్థ (5వ ర్యాంకు)



పాటిల్ సాక్షి (48వ ర్యాంకు)

యాసంగి పంట కొనుగోలు చేపట్టాలి

- కలెక్టర్ పర్యవేక్షించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

4

సింగరేణికి ఉజ్వల భవిష్యత్తు

సీఎండీ బలరాం నాయక్

4

మీది సాయం.. మాది ప్రోత్సాహం..

- 'గోల్డెన్ అవర్'తో నిలుస్తున్న రోడ్డుప్రమాద బాధితుల ప్రాణాలు
- ఆపద్బాంధవులకు కేంద్రం ప్రోత్సాహం
- గుడ్ సమరిటన్ కింద రూ.5వేలు, ప్రశంసాపత్రం అందజేత

వెంకటాపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రమాదంలో గాయపడిన వారిలో సమయానికి సరైన వైద్యం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతు న్నారు. ఘటన జరిగినప్పుడు కేసులు...పోలీసులు మాకేందుకీ పంచాయితీ అనుకొని చాలామంది చూస్తూ వెళ్తున్నారే తప్ప సాయం చేసేందుకు ముందుకు రారు. అలాంటి సమయాల్లో క్షతగాత్రులను 'తక్షణమే ఆస్పత్రులకు చేర్చండి.. మీకు మేమున్నాం' అంటూ భరోసా కల్పిస్తోంది కేంద్ర ప్రభుత్వం. ప్రోత్సహించడంతోపాటు ప్రోత్సాహకం అందిస్తోంది. రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2021లో గుడ్ సమరిటన్ పథకానికి శ్రీకారం చుట్టింది. జాతీయస్థాయి అవార్డుల కు అవకాశంతోపాటు రూ.5వేల నగదు, ప్రశంసాప త్రం అందిస్తోంది. గాయపడ్డ వారిని ఆస్పత్రికి తీసుకెళ్తే కేసు, పోలీసుల పంచాయితీ ఉంటుందన్న అంశాలపై ప్రస్తుతం అవగాహన పెరగడంతో సాయం చేసేందుకు ముందుకు వస్తున్నారు. 108 వాహనం అందుబాటులో లేకపోతే తమ వాహనాల్లో ఆస్పత్రికి తీసుకెళ్లి చేర్చుతున్నారు. ఇలాంటి వారికి గుడ్ సమరిటన్ పథకం ద్వారా ప్రోత్సాహం లభిస్తోంది. అయితే ప్రమాదాలు జరిగినప్పుడు కొందరు సాయం చేయకపోగా.. ఘటనను వీడియోల్లో బంధించడం, ఫొటోలు తీసి సోషల్‌మీడియాలో పెట్టేందుకు ఉత్సాహం చూపుతుండటం లాంటివి చేస్తున్నారు. కానీ అలాంటివి కాకుండా సాయం చేయాలన్న సంకల్పమే ముందుండాలన్న ధ్యేయంగా ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ప్రమాదం జరిగిన గంట (గోల్డెన్ అవర్)లోపు ఆస్పత్రికి తీసుకొస్తే ప్రాణపాయం నుంచి కాపాడొచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. కేంద్రం ప్రకటించిన సమరిటన్‌తో గోల్డెన్ అవర్‌పై అవగాహన పెరిగింది. క్షతగాత్రులను ఆస్ప త్రిలో చేర్చిన వారు.. దరఖాస్తు చేసుకోవాలంటే పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోలకు లెటర్‌ప్యాడ్‌లపై వివరాలు రాసి ఇవ్వాల్సి ఉంటుంది. పోలీసులు కూడా కేసుతో సంబంధం లేకుండా రాసివ్వాలని నిబంధనల్లో పేర్కొన్నారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు ఖాతా నంబరు, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ జత చేస్తే నేరుగా వారి ఖాతాల్లో రూ.5వేలు నగదు జమవుతుంది. ప్రశంసాపత్రం కూడా అందుతుంది. సంవత్సరానికి గరిష్ఠంగా ఐదు అవార్డు లు ఇస్తారు. అత్యంత విలువైన మంచి సహాయకులు ఒక్కొక్కరికి రూ.లక్ష నగదు, జాతీయస్థాయి అవార్డులు కూడా ఇస్తారు. అత్యవసర పరిస్థితుల్లో రోడ్డు ప్రమాద బాధితులకు సాయం చేయడానికి ప్రజలను ప్రేరేపించ డం.. చట్టపరమైన పరిణామాలకు భయపడకుండా సాయం చేసే సంస్కృ తిని పెంపొందించడం ఈపథకం లక్ష్యం.

ప్రజలను చైతన్యం చేస్తున్నాం...



- నలువాల రవీందర్, ములుగు డీఎస్పీ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గుడ్ సమరిట న్ పథకంపై ప్రజలను చైతన్యం చేస్తున్నాం. అవ గాహన సమావేశాలు నిర్వహించేలా స్థానిక పో లీసులకు, వివిధశాఖల అధికారులకు సూచనలు చేస్తున్నాం. గాయపడ్డ వారిని ఆస్పత్రిలో చేర్పిస్తే గుర్తింపు లభిస్తుంది. దాంతోపాటు ఆర్థిక సహకా రం అందుతుంది. ప్రభుత్వాలు గుర్తిస్తాయి.



ప్రమాద స్థలంలో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు (ఫైల్)

కమిటీ ఏర్పాటు కలేనా?

- కుంటు పడుతున్న కాళేశ్వరాలయ అభివృద్ధి
- పట్టించుకోని పాలకులు, అధికారులు



కాళేశ్వరాలయం

మహదేవపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు లేక ఏళ్ల గడుస్తున్నా పట్టించుకునే వరే కరువయ్యారు. మే 15వ తేదీన సరస్వతి పుష్క రాలు జరుగనున్న నేపథ్యంలో కాళేశ్వరాలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అధికారులు వచ్చి తనిఖీలు చేస్తున్నారే తప్ప సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పనుల్లో నాణ్యతాలోపాలు జరుగుతున్నాయి. అదే కమిటీ ఏర్పాటు అయి ఉంటే దగ్గరుండి అభివృద్ధి పనులను పర్యవేక్షించేవారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భక్తుల సౌకర్యాలను నిరంతరం దగ్గరుండి చూసేవారు. అభివృద్ధి, ఇతర పెండింగ్ పనుల విషయంలో మంత్రుల దృష్టికి అభివృద్ధి పనుల వివరాలు తీసుకెళ్లేవారు. కానీ ఆలయ కమిటీ ఏర్పాటు కోసం ఎందుకు తాత్సారం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఉంది. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కాళేశ్వరాలయ ఆలయ అధ్యక్ష పదవి కోసం కొందరు కాంగ్రెస్ నాయకులు పోటీ పడుతున్నారు. పదవి కోసం స్థానిక ఎమ్మెల్యే, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఆలయ కమిటీ డైరెక్టర్ల పదవుల కోసం కింది స్థాయి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆలయ కమిటీ ఏర్పాటు ఎప్పుడవుతుందో.. ఎవరికి పదవులు వరిస్తాయోనని ఆశావహులు ఎదురు చూస్తున్నారు. పుష్కరాల వరకైనా ఆలయ కమిటీ ఏర్పాటు చేయాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

కుల మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- భూపాలపల్లిలో క్రైస్తవుల శాంతిర్యాలీ



శాంతిర్యాలీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, క్రైస్తవ ప్రముఖులు

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కుల మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటేనని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని సీఆర్ నగర్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు క్రైస్తవుల ఆధ్వర్యంలో శనివారం శాంతి ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛా హక్కు ఉంటుందన్నారు. ఎవరి మతం వారికి గొప్పదేనని అన్నారు. ఈ క్రమంలో ప్రతి మతాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాల వారిని గౌరవిస్తూ అభివృద్ధి ఫలాలను అందిస్తోందని అన్నారు. క్రైస్తవ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజవీరు మాట్లాడుతూ గుడ్‌ఫ్రైడే రోజు ఏసుక్రీస్తు ప్రజల కోసం శిలువ వెయబడ్డారని, ఆదివారం ఆయన ప్రజల కోసం తిరిగి వచ్చారని అన్నారు. అందుకే ఈ శాంతి ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవుల కోసం కమ్యూనిటీ భవనం నిర్మించాలని ఎమ్మెల్యేను క్రైస్తవ పెద్దలు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రాజ్‌కుమార్, మనోహర్‌తో పాటు పట్టణంలోని అన్ని సంఘాల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



తానంచర్లలోని గంగాభవానీ ఆలయం

మొక్కితే వరాలిచ్చే తల్లి..

తానంచర్ల గంగా భవాని

- నేటి నుంచి మహా జాతర ప్రారంభం
- తరలిరానున్న వేలాది మంది భక్తులు
- జాతర ఏర్పాట్లు పూర్తి
- పాలేరు నది ఒడ్డున గంగమ్మ ఆలయం

మరిపెడ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మొక్కితే వరం ఇచ్చే తల్లి.. తానంచర్ల గంగాభవానీ అమ్మవారు. నేటి నుంచి (ఆదివారం) మహాజాతర ప్రారంభం అవుతుంది. సోమవారం భోనాలు, మంగళవారం యాకసాయి మద్దుతో ఈ మహా జాతర ముగుస్తుంది. ఈ జాతరకు మూడు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలి రానున్నారు. ఎన్‌హెచ్‌ఏ 365 హైవేపై తానంచర్ల-బిక్కుమళ్ల దగ్గర్లోని పాలేరు నది ఒడ్డున గంగమ్మ ఆలయం ఉంది. ఇప్పటికే ఆలయ నిర్వాహకులు ఈ మహాజాతరకు అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోలు, ఇతర మినీ బస్సుల ద్వారా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శనం చేసుకొని పునీతులవుతారు. మూడు రోజుల పాటు ఇక్కడే చెట్ల కింద విడిది చేసి బంధుమిత్రులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి అంబరాన్నింటేలా సంబరాలు జరుపుకుంటారు. ఈ జాతరకు వచ్చే భక్తులు ఇలువేల్పు దేవతగా గంగాభవానీని పూజిస్తారు. కోరిన కోర్కెలు, వరాలు ఇచ్చే తల్లిగా గంగమ్మతల్లిని భక్తిపారవశ్యంతో కొలుస్తారు. కోళ్ల, మేకలు, గొర్రెపోతులు జంతుబలిచ్చి అమ్మవారికి తమ మొక్కులు చెల్లించడం ఇక్కడికి వచ్చే భక్తులకు ఆనవాయితీ. మనుసులో కోరిన కోర్కె వెంటనే నెరవేరుతుందని భక్తులకు అపార నమ్మకం. మినీ మేడారం జాతరను తలపిస్తుంది.





గంగమ్మతల్లి ఏకశిల రాతి, గంగమ్మతల్లి మూలవిరాట్ విగ్రహం

ఆలయ విశిష్టత

సుమారు రెండువందల ఏళ్ల కిందట ఆ ఊరికి చెందిన రామసహాయం రాఘవరెడ్డికి స్వప్న రూపంలో అమ్మవారు కనిపించి పాలేరు నది ఒడ్డున పెద్ద ఏకశిలపై తాను స్వయంభూ అయ్యానని నిత్యపూజలు జరిపి దూప దీప నైవేద్యం సమర్పిస్తే తనను ఆరాధించే భక్తుల మనుసులో కొలువై నిలిచి వారి కోర్కెలు నెరవేరస్తానని చెప్పడం జరిగిందని పూర్వీకులు చెబుతున్నారు. దాంతో రాఘవరెడ్డి ఈ విషయం అక్కడి యాదవ కుల పెద్దలకు తెలుపగా గుడి నిర్మాణం జరిపి అప్పటి నుంచి ఇప్పటి వరకు పూజలు జరుపుతున్నారు. తానంచర్ల గంగా భవానీని దర్శనం చేసుకుంటే అనుకున్న పనులు పూర్తి జరుగుతున్నాయని, ఇక్కడికి వచ్చే భక్తులకు ఎంతో నమ్మకం. ఏ పని తలపెట్టినా తల్లిని మనుసులో తలుచుకొని పనులు మొదలు పెట్టడం ఈ ప్రాంత ప్రజలకు నిత్యకృత్యం. నిత్య పూజలతో పాటు ప్రతీ ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలను యాదవ కులస్థులైన యాసారపు, వేల్పుల, బొల్క వంశీయులు జరుపుతున్నారు. ఆలయ శాశ్వత ధర్మకర్తలుగా దివంగత రామసహాయం రంగారెడ్డి కుటుంబీకులు, సత్యనారాయణరెడ్డి కొనసాగుతున్నారు. ప్రతీ రెండేళ్లకొక్కసారి ఇక్కడ మహా జాతరను ఆ ఆలయ నిర్వాహకులు ఏళ్ల తరబడి నుంచి నిర్వహిస్తున్నారు. ఏటేటా భక్తుల తాకిడి పెరుగుతుంది.

రవాణ సౌకర్యం

జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణ సౌకర్యం ఉంది. సూర్యాపేట- మహబూబాబాద్ జిల్లా కేంద్రాల నుంచి ప్రతీ అరగంటకో బస్సు సౌకర్యం ఉంది. వరంగల్-ఖమ్మం జిల్లా కేంద్రాల నుంచి వచ్చే భక్తులు మరిపెడబంగ్లా వరకు వచ్చి అక్కడి నుంచి బస్సులు, ఇతర వాహనాల ద్వారా తానంచర్లకు చేరుకోవొచ్చు. పంచాయతీరాజ్ శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు శానిటేషన్‌తో పాటు నీటి, ఎలక్ట్రిసిటి పనులు, వసతులు ఏర్పాట్లు చేశారు.

మూడు రోజుల పాటు ఆరు జీపీల సిబ్బందికి విధులు కేటాయించాం



- సోమ్లానాయక్, ఎంపీవో, మరిపెడ మండల్ పరిషత్

గంగాభవానీ జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఇప్పటికే అన్ని జాగ్రత్తలు చేపట్టాం. మూడు రోజులు ఆరు జీపీలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, శానిటేషన్, వాటర్ సప్లయి వర్కర్లు తానంచర్ల గంగాభవానీ జాతరలోనే విధులు నిర్వహిస్తారు.

జాతరను జయప్రదం చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలి..



- రామసహాయం సత్యనారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్త, తానంచర్ల

మూడు రోజుల పాటు జరిగే తానంచర్ల గంగాభవానీ జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలి. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఎండ తీవ్రత దృష్ట్యా పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో భక్తులు ఉండాలి. ప్లాస్టిక్ వాడకం నిషేధించడమైనది.



మాట్లాడుతున్న కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

బీజేపీ తీరు దేశానికే ప్రమాదకరం

ఆ పార్టీ మతతత్వ ఆగడాలు హద్దులు దాటాయి

రాహుల్‌గాంధీ దేశ ప్రజల పక్షాన పోరాడారు

ఆదివాసీ కాంగ్రెస్ సమ్మేళన్‌లో మంత్రి సురేఖ

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ తీరు దేశానికే ప్రమాదకరంగా మారిందని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. కులం, మతాల ప్రాతిపదికగా సాగించే ఆ పార్టీ పాలన.. దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తోందని ఆరోపించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు నిర్వహించే 'ఆదివాసీ కాంగ్రెస్ సమ్మేళన్' హనుమకొండలోని హరిత హోటల్‌లో శనివారం ప్రారంభమైంది. 21న సమ్మేళన్ ముగుస్తుంది. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షత వహించిన సమ్మేళన్‌లో ప్రారంభ రోజున ముఖ్య అతిథిగా హాజరైన కొండా సురేఖ మాట్లాడారు.

దేశంలో బీజేపీ నియంత పాలన సాగిస్తోందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య విలువలను మంటగలుపుతోందన్నారు. అన్ని మతాలు, కులాల మధ్య నెలకొన్న సుహృద్భావ పరిస్థితులను బీజేపీ చెరిపివేస్తూ ప్రజాస్వామ్య విలువలను మంటగలుపుతోందని విరుచుకుపడ్డారు. భారత రాజ్యాంగాన్నే మార్చే దుస్సాహసానికి ఒడిగట్టిందని మంత్రి పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఒక్క అక్షరం మారినా సహించేది లేదని రాహుల్‌గాంధీ చెప్పడంతో బీజేపీ తగ్గిందన్నారు. అయినా ఆ పార్టీ కుట్రలు, వ్యూహాలు దేశ ప్రజల మధ్య చిచ్చును రగిలిస్తూనే ఉన్నాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల ఐక్యతతోనే బీజేపీకి మూకుతాడు వేయగలమని కొండా సురేఖ సూచించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే కుటిల యత్నాలను బీజేపీ ముమ్మరం చేస్తోందన్నారు. 56 శాతానికి పైగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల ఐక్యతతోనే బీజేపీ నియంతృత్వాన్ని అడ్డుకోవచ్చని, లేకుంటే ఆ పార్టీ తీరు దేశానికే ప్రమాదకరమని పునరుద్ఘాటించారు. కేవలం 4 శాతం ఉన్న అగ్రవర్ణాల పెత్తనమే ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగిస్తోందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడేందుకు, దేశంలోని ప్రజల స్వేచ్ఛాయుత జీవనాన్ని వికసింపచేసేందుకు రాహుల్‌గాంధీ పోరాడుతున్నారని కొండా సురేఖ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం, భవిష్యత్‌తరాలకు పార్టీ సిద్ధాంతాలు, విలువలను అందించేందుకు ఆదివాసీ కాంగ్రెస్ శ్రేణులు సైనికులావ్వాలని ఉపదేశించారు. పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు తప్పకఉంటుందన్నారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పని చేసిన వారిని గుర్తించి న్యాయం చేస్తుందన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మాగాంధీ పేరునే తెరమరుగు చేసేలా బీజేపీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. గాడ్సే లాంటి వ్యక్తిత్వాలను ఆ పార్టీ గౌరవిస్తోందన్నారు. రాజ్యాంగంపైనే దాడికి బీజేపీ దిగిందని, ఇందుకు కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలే సాక్షిభూతంగా నిలిచాయన్నారు. ఈ ప్రమాదకర పరిస్థితుల్లో రాహుల్‌గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం అలు పెరగని సైనికుడిలా ప్రజల అండతో పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, జై జగన్' పార్టీ కార్యక్రమ నిర్వహణ అని పేర్కొన్నారు. ఆదివాసీ సమ్మేళన్ ద్వారా కాంగ్రెస్ సిద్ధాంతాలు, విలువలు, త్యాగాలు నేటి తరంతో పాటు భవిష్యత్ తరాలకు అందుతాయన్నారు.

మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్‌ను తరిమి కొట్టాలంటే ఈ వర్గాల ఐక్యతతోనే సాధ్యమని పేర్కొన్నారు. దేశంలో మత స్వేచ్ఛకు బీజేపీ విఘాతం కలిగిస్తుంటే కాంగ్రెస్ పరిరక్షణ పోరాటం సాగిస్తుందన్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. బీజేపీ కులాలు, మతాల పేరిట ప్రజలను విభజిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్య విలువను కాలరాసేలా బీజేపీ నేతలు పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్య పద్ధతుల్లో దేశ పరిరక్షణకు పోరాడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రనాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని, ఈ మేరకు ఆదివాసీ కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. బీజేపీ మను సంస్కృతిని ఉద్ధరించే కుట్రలు చేస్తోందన్నారు. బీజేపీ ఆగడాలను అడ్డుకునేందుకు రాహుల్‌గాంధీ చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాలు అండగా నిలవాలన్నారు.

కాగా, ఆర్ఎస్ఎస్‌ను తరిమికొడితేనే బీజేపీని నియంత్రవచ్చని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ పేర్కొన్నారు. ప్రస్తుత తరానికి కాంగ్రెస్ చరిత్ర, సిద్ధాంతాలు, విలువల పట్ల అవగాహన కల్పించేలా ఏఐసీసీ చేపట్టిన సమ్మేళన్ పార్టీకి గొప్ప మలుపు అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివాసీ కాంగ్రెస్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ మాట్లాడు తూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో పాటు సామాజిక సేవ, బీజేపీ నియంత పోకడలు తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా సమ్మేళన్ నిర్వహణ, శిక్షణ ఉంటుందని వెల్లడించారు. 21న జరిగే సమ్మేళన్ ముగింపు కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజ న్ పాల్గొననున్నట్లు తెలిపారు. సమ్మేళ న్ ఇన్‌చార్జి రాహుల్ బాల్ శ్రేణులకు శిక్షణ ఇవ్వగా కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు కూచన రవళి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, సమ్మేళన్ కో-ఆర్డినేటర్ లక్ష్మీతో పాటు డాక్టర్ అనిల్, ఆదివాసీ కాంగ్రెస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ బలరాంనాయక్, ఎంపీ కడియం కావ్య, ప్రభుత్వ విప్ రాంచంద్రనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి


సమ్మేళన్‌లో పాల్గొన్న ఆదివాసీ కాంగ్రెస్ శ్రేణులు

జేఈఈ మెయిన్స్‌లో

ఎస్ఆర్ ప్రభంజనం


ఎం ఆరుణ్ ర్యాంక్-60 | రవి చంద్రారెడ్డి ర్యాంక్-65 | యాద భరణి శంకర్ ర్యాంక్-88 | ఆదావత్ సురేష్ ర్యాంక్-98

హనుమకొండ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జేఈఈ మెయిన్స్ -2025లో ప్రవేశానికి శనివారం వెలువడిన ఫలితాల్లో వరంగల్ నగరానికి చెందిన ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన విజయాలను సాధించి జాతీయ స్థాయిలో ఎస్ఆర్ విజయపతాకాన్ని మరోసారి ఎగురవేశారు. జేఈఈ మెయిన్స్-2025 ప్రవేశపరీక్షల్లో అన్ని కేటగిరీలు కలిపి జాతీయస్థాయిలో ఎస్ఆర్ విద్యా సంస్థలకు చెందిన వి.నాగ సిద్ధార్థ 5వ ర్యాంకు, పాటిల్ సాక్షి 48వ ర్యాంకు, ఎం.ఆరుణ్ 60వ ర్యాంకు, వై.భరణి శంకర్ 88వ ర్యాంకు, బి.సురేష్ 98 సాధించారు. మే 18న జరిగే జేఈఈ అడ్వాన్స్డ్-2025కు ప్రవేశానికి ఇప్పటి వరకు 3,556కుపైగా విద్యార్థులు అర్హత సాధించినట్లు ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి తెలిపారు. వీటితో పాటు ఓపెన్, అన్ని కేటగిరీలు కలిపి జాతీయ స్థాయిలో వి.నాగసిద్ధార్థ 5, పాటి సాక్షి 48, ఎం.ఆరుణ్ 60, ఎం.రవిచంద్రారెడ్డి 65, యాదా భరణి శంకర్ 88, బాదావత్ సురేష్ 98, దాసరి ఫణీంద్ర 116, మోదెల వెంకట కౌషిక్ 141, ఈర్ల బిందు శ్రీ 142, గుట్ట దిలీప్ రెడ్డి 190, భూక్య వినోద్ 246, సీహెచ్ శణ్ముఖ సాయి 274, బి.ధనశణ్ముఖ శ్రీ 410, కాగితపు దీపక్ 491, పుత్తూరు ఉజ్వల్ 509 ర్యాంకులు సాధించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాల పట్ల ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అత్యుత్తమ మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతామని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

జేఈఈ ఫలితాల్లో మోషన్ హవా


గుడి వంశీప్రియ | గుండబోయిన అశ్విత | కొండపాక ప్రహర్షిత | ముడుతనపల్లి సహస్ర

రాంనగర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ (సెషన్-2)లో శనివారం వెల్లడించిన ఫలితాల్లో మోషన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించి జాతీయస్థాయిలో విజయకేతనం ఎగురవేసినట్లు మోషన్ విద్యాసంస్థల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. ఈ ఫలితాల్లో గుడి వంశీప్రియ 1086, గుండబోయన అశ్విత 2235, కొండపాక ప్రహర్షిత 2876, ముడుతనపల్లి సహస్ర 3186, భూర్ల వర్షిణి 3395, జాటోత్ సునిల్ నాయక్, 3456, రాపాక కృపాకర్ 4876లతో పాటు మరో 22 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి చైర్మన్ వేణుగోపాల్‌గౌడ్ అభినందించారు.

షైన్ విద్యార్థుల విజయభేరి


పి.శ్రీమహేష్ | జి. వికాస్ | సీహెచ్ శ్రీతన్

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్‌లో షైన్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి ఫలితాలు సాధించడంపై విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. షైన్ విద్యాసంస్థలు మొదటి నుంచి జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ నీట్‌లలో అత్యుత్తమ శిక్షణ అందించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు అకడమిక్ ప్రోగ్రామింగ్ ప్రణాళికల ద్వారా విద్యార్థులను తీర్చిదిద్దినట్లు తెలిపారు. పి.శ్రీమహేష్ 98.67, జి.వికాస్ 98.59, సీహెచ్ శ్రీతన్ 96.04 పర్సంటైల్ సాధించడం పట్ల కళాశాలలో డైరెక్టర్లు మూగల రమ, పి.రాజేంప్రసాద్, మూగల రమేష్, షైన్ విద్యాసంస్థల డైరెక్టర్, ఐఐటీ కోఆర్డినేటర్ రమేష్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ మారబోయిన రాజుగౌడ్, శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్, అధ్యాపక బృందం అభినందించారు.

బండెనక బండి కట్టి.. పాలపారక తెచ్చి..


బండెనక బండి కట్టి.. 16 బండ్లు కట్టి.. ఏ బండ్లె పోతవు కొడకో నైజాం సర్కరోడో.. అనే గీతం నేటికీ చెరగని జ్ఞాపకం. ఈ చిత్రాన్ని చూస్తే ఆ పాట కచ్చితంగా గుర్తుకొస్తుంది. కానీ ఇది ఓ వివాహ కార్యక్రమంలో భాగంగా సంప్రదాయం ప్రకారం వెళుతున్నప్పటి దృశ్యం. శనివారం వాజేడు మండలంలోని ధర్మవరానికి చెందిన ఓ కుటుంబం, వారి బంధువులు, స్థానికులతో కలిసి ఇలా.. తమ వివాహ సంప్రదాయం ప్రకారం పాలపారక తెచ్చేందుకు సమీప అటవీ ప్రాంతంలోకి వెళ్లారు. అక్కడి నుంచి పాలపారకను తీసుకువచ్చి వరుడి ఇంటి ఎదుట పెళ్లి పందిరిపై వేశారు. సుమారు 50ఎద్దుల బండ్లకుపైగా ఈ తంతులో పాల్గొనగా స్థానికులు ఆసక్తితో చూశారు. ట్రాక్టర్ల వినియోగం వచ్చాక ఎడ్ల బండ్ల వాడకం తగ్గిన తరుణంలో ఇంకా పాత సంప్రదాయాన్ని కొనసాగించడం విశేషమనే చెప్పాలి.

\- వాజేడు, ఆంధ్రజ్యోతి

ఫీజు బకాయిల దెబ్బకు డిగ్రీ పరీక్షల వాయిదా

వర్సిటీకి ఫీజులు చెల్లించని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు

రేపు పరీక్షలనగా వాయిదాతో విద్యార్థుల హైరానా

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఎంకి పెళ్లి సుబ్బి సావుకు వచ్చినట్లుంది.. కేయూ డిగ్రీ విద్యార్థుల పరిస్థితి. ఈ నెల 21నుంచి జరగాల్సిన డిగ్రీ 2,4,6వ సెమిస్టర్ పరీక్షలను వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారులు వాయిదా వేసినట్లు ప్రకటించారు. నాలుగేళ్లుగా తమకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు, స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించడం లేదని ప్రైవేట్ కళాశాలలు పరీక్షల ఫీజులను వర్సిటీకి చెల్లించలేదు. కొన్ని రోజుల కిందట కేయూ పరిధిలోని డిగ్రీ మొదటి, రెండో, మూడో ఏడాది విద్యార్థులకు పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించారు. షెడ్యూల్ మేరకు వర్సిటీ పరిధి లోని ప్రభుత్వ, ఎయిడెడ్‌తో పాటు కొన్ని ప్రైవే ట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుం చి పరీక్షల ఫీజులు వసూలు చేసి వర్సిటీకి చెల్లించారు. అయితే చాలావరకు ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు వర్సిటీకి పరీక్షల ఫీజులతో పాటు డెవలప్‌మెంట్ ఫీజులను చెల్లించలేదు. విద్యార్థుల నుంచి మాత్రం వర్సిటీ ఫీజు లను వసూలు చేశారు. ప్రభుత్వం తమకు బకాయిలు చెల్లిస్తేనే పరీక్షల ఫీజులను వర్సిటీకి చెల్లించి పరీక్షలకు సహకరిస్తామని చెబుతున్నారు. దీంతో వర్సిటీ పరిధిలో డిగ్రీ మొదటి, రెండో, మూడో ఏడాది 2,4,6వ సెమి స్టర్ పరీక్షలతోపాటు 1,3,5వ సెమిస్టర్ బ్యాక్‌లా గ్ పరీక్షల నిర్వహణపై తర్జనభర్జనలు జరిగాయి.

బిల్లులు చెల్లించకపోవడంతో..

రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు నాలుగేళ్లుగా విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు నిరసనలకు దిగాయి. గతంలో 1, 3, 5 సెమిస్టర్ పరీక్షల సందర్భంలోనూ నిరసనకు దిగాయి. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలపై స్పష్టమైన హామీ ఇవ్వడంతో యాజమాన్యాలు సహకరించాయి. తాజాగా ఏప్రిల్ 21 సోమవారం నుంచి జరగాల్సిన 2, 5, 6 సెమి స్టర్ పరీక్షలకు తామంతా సహకరించేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. ప్రభుత్వ పెద్దలకు, వర్సిటీ ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలను అందచేసి నిరసనలు చేపట్టారు. విద్యార్థుల కోసం తాము కష్టపడి కళాశాలలను అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని ప్రైవేట్ కళాశాలల వారు చెబుతున్నారు. కానీ అదంతా తమకు అవసరం లేదని, కళాశాలన్నీ వర్సిటీ నిబంధనల మేరకు ఫీజులు చెల్లించి పరీక్షలకు సహకరించాలని వర్సిటీ అధికారులు చెబుతున్నారు. ఇలా.. కేయూ పరిధిలో 296కు గాను 87 ప్రైవేట్ కళాశాలలు ఫీజులు చెల్లించకపోవడంతోనే పరీక్షల వాయిదా వేయాల్సిన పరిస్థితి తలెత్తినట్లు తెలుస్తోంది.

కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు రీ షెడ్యూల్

కేయూ పరిధిలో డిగ్రీ 1,3,5 బ్యాక్‌లాగ్, 2,4,6 సెమిస్టర్ పరీక్షలను రీషెడ్యూల్ చేశామని, కొత్త షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ రాజేందర్ తెలిపారు. ప్రైవేట్ యాజమాన్యాలు వర్సిటీకి విద్యార్థుల వివరాలను అందచేయకపోవడంతోనే వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. పరీక్షల షెడ్యూల్‌ను త్వరలోనే మళ్లీ ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

శివానీ విద్యార్థుల విశ్వరూపం


జి.రమేష్ | జి.తరుణ్ | ఎస్.వినీల్ | ఎన్.హాన్సిక | జి.సాయిప్రియ

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలోని అశోక కాలనీలోని శివానీ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం జేఈఈ మెయిన్స్ -2025 ఫలితాలలో విద్యార్థులు విశ్వరూపం చూపించారని కళాశాల కరస్పాండెంట్ పి.స్వామి తెలిపారు. విద్యార్థులు జి.రమేష్ 422, జి.తరుణ్ 491, ఎస్.వినిల్ 984, ఎస్.హన్సిక 2422, జి. సాయిప్రియ 2885, ఎన్.విజయ్‌కుమార్ 10004, బి.మున్నా 14148, బి.రాంప్రసాద్ 17201, డి.కావ్యశ్రీ 18044, బి.సందీప్ 19021, బి.రాంచరణ్ 20105, సీహెచ్.రాకేష్ 23994, ఎం.డి.అన్వర్ పాషా 24035, డి.హితీష్ 24488 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎస్.రమేష్, ఎ.మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్‌రెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు.


జేఈఈ ఫలితాల్లో రెజోనెన్స్ విజయకేతనం


విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

రాంనగర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ (సెషన్-2) ఫలితాల్లో రెజోనెన్స్ వరంగల్ బ్రాంచ్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు రెజోనెన్స్ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలిపారు. 11మంది విద్యార్థులు 99పైగా పర్సంటైల్ సాధించగా, 64 మంది విద్యార్థులు 95 పైగా పర్సంటైల్, 161 మంది విద్యార్థులు 90 పర్సంటైల్ సాధించి జాతీయ స్థాయిలో 13, 236, 306, 949, 988 ర్యాంకులు కైవసం చేసుకున్నారన్నారు. 100 పర్సంటైల్ సాధించిన వారిలో ఎ.నంది, 99 పైగా పర్సంటైల్ సాధించిన వారిలో ఎం.చరణ్‌తేజ, సీహెచ్.సాయి దత్తు, బి.వెంకట్ జశ్వంత్, జి.అనిరుధ్, ఎం.డి. రహమాన్, కె.శిత్తిజ్, వి. సాయికౌశిక్, వి.వి ఫణి హర్షిత్, వి.రాజశేఖర్ ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. అధ్యాపకుల విలువైన బోధనల వలనే విద్యార్థులు విజయాలను సాధించగలిగారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు లెక్కల మహేందర్‌రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సీఏవో లెక్కల రమ్యారెడ్డి, అకడమిక్ డీన్ బి.ఎస్ గోపాల్‌రావు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో కృష్ణవేణి ఐఐటీ మెడికల్ అకాడమి

విజయదుందుభి


విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నగరంలోని కృష్ణవేణి ఐఐటీ మెడికల్ అకాడమి విజయదుందుభి మోగించిందని కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావులు తెలిపారు. కళాశాలకు చెందిన బి.సంపత్ 62, బి.బాలాజీ 119, సీహెచ్ త్రిపుర 288, పి.మణిచంద్రసాయి 572, పి.నాగరాజు 1082, ఏ.శ్రీవెంకటసాయి కృష్ణ 1499, టి.దినేష్ 1550, జి.పాల్ జాషువా 1882, బి.పూజిత 1891, బి.మహేశ్వరి 2393, బి.రాహుల్ 2782, జి.సాహిత్ 2818, బి.స్ఫూర్తి 3058, బి.భానుప్రసాద్ 4004, బి.రామకృష్ణ 4227, జె.శివచేతన్ 4240, డి.రాజేశ్వరి 4261, ఎల్.సాయి 4365, బి.చక్రవర్తి 4390, బి.కృష్ణప్రసాద్ 4441, పి.ప్రవీణ్‌కుమార్ 4587, ఏ.ఉమేశ్ 4607, డి.రాకేష్ 4810, జి.వినీత 4898 వంటి ర్యాంకులు సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, డీన్ ఏలూరి వంశీ కృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.



కమలాపురంలో ట్రాఫిక్ జామ్



మంగపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) మండలంలోని కమలాపురంలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. హిందు స్తాన్ పెట్రోల్ బంకు నుంచి దొంగల ఒర్రె వరకు ఇసుక లారీలను బూర్గంపహాడ్- ఏటూరు నాగారం ప్రధాన రహదారికి ఇరువైపులా ఇష్టానుసా రంగా నిలిపివేయ డంతో శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి ఇతర వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. గోదావరి తీరం లోని చుంచుపల్లి, వాడగూడెం, పాలాయిగూడెం, రమణక్కపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జానంపేట, సాంబయ్యగూడెంతో పాటు మరో నాలుగు ఇసుక రీచ్‌ల నుంచి ఇసుకను తరలిస్తుండగా ఈ సమస్య ఏర్పడుతోంది.

పుష్కరాల పనులు వేగవంతం చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



సరస్వతీ పుష్కరాల పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

మహదేవపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : సరస్వతీ పుష్కరాల పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఆయన కాళేశ్వరంలో పర్యటించారు. వీఐపీ ఘాట్ వద్ద అభివృద్ధి పనులను పరిశీలించారు. ఏమాత్రం జాప్యం లేకుండా పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంయి ప్రధాన ఘాట్ వద్దకు వెళ్లి బాత్ రూం, టాయిలెట్ల పనులను పరిశీలించి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడారు. ఇప్పటి వరకు పూర్తయిన పనులు, ఇంకా మిగిలి ఉన్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. గోదావరి వద్ద జరుగుతున్న ఆర్చి పనులను పరిశీలించిన కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్చి నుంచి ఆలయం వద్దకు వెళ్తున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను క్యూరింగ్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆలయ ఈవో మహేశ్, డీపీవో నారాయణతోపాటు పలువురు పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే 'భూ భారతి'

కాటారం (ఆంధ్రజ్యోతి): భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. ధరణి పోర్టల్‌లా కాకుండా భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాటారం రైతు వేదికలో శనివారం నూతన ఆర్‌వోఆర్-2025 (భూ భారతి చట్టం)పై అవగాహన కల్పించడానికి సదస్సు ఏర్పాటు చేశారు. భూమి హక్కుల రికార్డు చట్టం-2025 (భూ భారతి)లోని సెక్షన్లు, వాటి వివరాలు, భూ యజమానులకు కలిగే ప్రయోజనాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ కలుగుతుందన్నారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ భూ భారతి చట్టంతో భూ సమస్యలలను సులభంగా పరిష్కారం చేయడానికి అవకాశం ఉందన్నారు. మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్, పలువురు రైతులు మాట్లాడుతూ కాటారం 501, 418 సర్వే నెంబర్లు, కొత్తపల్లి 94సర్వే నెంబర్లలోని వందలాది ఎకరాల భూములకు ఇంకా పట్టాలు రాలేదని, ఇకనైనా త్వరగా హక్కులు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. సదస్సులో అద నపు కలెక్టర్ అశోక్‌కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, తహసీల్దార్ నాగ రాజు, ఎంపీడీవో బాబు, డీటీ రామ్మోహన్, ఆర్ఐ వెంకటయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాసంగి పంట కొనుగోలు చేపట్టాలి

- కలెక్టర్ పర్యవేక్షించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు కలెకర్ దివాకర

ములుగు కలెక్టరేట్/కాటారం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనగోలు చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలన్నారు. సన్నబియ్యం సరఫరా, యాసంగి ధాన్యం కొనుగోలుపై ఆయన శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలన్నారు. దేశంలో అత్యధికంగా వరిపంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, యాసంగిలో 70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి మానిటరింగ్ చేయాలని, రైస్‌మిల్లర్లు తాలు, తరుగు పేరుతో ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలో ఐకేపీ, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భారత ఆహారసంస్థ మార్గదర్శకాల ప్రకారం నూకలశాతం 25దాటకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం 84శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టిందని, పేద ప్రజలు సన్నబియాన్ని సంతోషంగా స్వీకరిస్తున్నారని , 84శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. రూ.13వేల కోట్లు ఖర్చుచేసి 30లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్‌కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేలా అధికారులు చూడాలని సూచించారు. వానాకాలలో 153లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రాగా యాసంగిలో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానుందన్నారు. వానాకాలంలో వడ్లను ఎలాంటి సమస్యలు రాకుండా, ఇబ్బందులు కలగకుండా సేకరించారని అన్నారు. ఈ యాసంగిలోనూ కొనుగోళ్లు సజావుగా జరగాలన్నారు. అదేవిధంగా నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఉంటే సమాచారం అందించాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్‌జీ, ఆర్డీవో వెంకటేశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశం, జిల్లా నీటిపారుదలశాఖ అధికారి అప్పలనాయుడు, ఈఈ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేనీ పాల్గొన్నారు. కాటారం నుంచి భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, డీసీఎస్‌వో శ్రీనాథ్, డీఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

భూభారతిపై అవగాహన సదస్సు

గోవిందరావుపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): భూభారతిపై మండలకేంద్రంలోని రైతవేదికలో శనివారం అవగాహన సదస్సు జరిగింది. జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సూచనలు చేశారు. భూమికి సంబంధించిన ఏ సమస్య ఉన్నా భూభారతి పోర్టల్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రెవెన్యూ అధికారులను సంప్రదించి నిర్దిష్టమైన దరఖాస్తు సమర్పించాలని సూచించారు. తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీడీఎజవహర్‌రెడ్డి పాల్గొన్నారు.

శిశు మరణంపై విచారణ కమిటీ

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ములుగు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో శుక్రవారం చోటుచేసుకున్న శిశు మరణం ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ విచారణకు ఆదేశించింది. కలెక్టర్ టీఎస్.దివాకర నేతృత్వంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, సూపరింటెండెంట్ జగదీశ్వర్, మరో ముగ్గురు వైద్యులతో జిల్లా మెజిస్ట్రేట్ లెవల్ కమిటీ సభ్యులు, డీఎంహెచ్‌వో గోపాల్‌రావు నేతృత్వంలో తొమ్మిది మంది వైద్యులతో జిల్లాస్థాయి విచారణ కమిటీని నియమించారు.

వృద్ధుడిపై అడవి పంది దాడి

ఏటూరునాగారం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వృద్ధుడిపై అడవి పంది దాడి చేసి గాయపర్చిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. మండల కేంద్రానికి చెందిన బొగ్గుల వెంకటనారాయణ మానసపల్లి శివారులో ఉన్న తన చేనుకు ఉదయం వెళ్లాడు. అక్కడ పనిచేస్తుంగా ఆకస్మాత్తుగా అడవి పంది వచ్చి దాడి చేసింది. దీంతో అతడు తీవ్రంగా గాయపడగా తోటి రైతులు, కూలీలు స్థానిక సామాజిక ఆస్పత్రికి తరలించారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

కన్నాయిగూడెం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పీఆర్‌టీయూ మండల కార్యవర్గ సమావేశం మండలంలోని బుట్టాయిగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సురేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేసి, పీఆర్‌సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతనం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జెన్నే ప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శిగా జెజ్జరి రాజు, అసోసియేట్ అధ్యక్షుడిగా గజ్జల అఖిల్, ఉపాధ్యక్షులుగా నరసింహులు, కార్యదర్శులుగా ప్రవీణ్, సుప్రియ, భాస్కర్, సాగర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా పర్వతాల సతీష్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రౌతు రాజు, ఎన్నికల అధికారి జగన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

గోవిందరావుపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నగర శివారుల్లో ఈనెల 27న జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహనాయక్ అధ్యక్షతన శనివారంజరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తక్కువ సమయంలోనే ప్రజల నుంచి వ్యతిరేకత మూటకట్టుకుందని, రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈసమావేశంలో నాయకులు ఆలూరు శ్రీనివాసరావు, వెలిశాల స్వరూప, హనుమంతరావు, మోహన్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులపాటు అకాల వర్షాలు

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లాలో రెండురోజులపాటు అకాల వర్షాలు కురవనున్నందున రైతులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ టీఎస్.దివాకర శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాతావరణ సూచన ప్రకారం జిల్లాలో ఆది, సోమవారాల్లో అకాల వర్షాలు పడనున్నాయని, ప్రజలు, రైతులు, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని నిరసన

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేస్తూ విశ్వహిందూపరిషత్ నాయకులు శనివారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు కొండి సాంబశివ మాట్లాడుతూ మమత బెనర్జీ ప్రభుత్వం హిందువుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని తీవ్రవాదులు, రోహింగ్యాలు, టీఎంసీ గూండాలను ఉసిగొలిపి మహిళలపై ఆకృత్యాలు, అమానుష దాడులకు పాల్పడుతోందని విమర్శిం చారు. అనంతరం కలెక్టర్ దివాకరకు వినతిపత్రం అందజేశారు. ఈకార్య క్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, నాయకులు భూక్య జవహర్‌లాల్, కొత్త సురేందర్, రాకేష్, రవిరెడ్డి, వెంకటరెడ్డి, కుమారస్వామి, రాయంచు నాగరాజు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

డీఎండీసీఎస్‌వోలో కంట్రోల్‌రూం ఏర్పాటు

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఏర్పడి రైతులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ దివాకర శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంట్రోల్‌రూం టోల్ ఫ్రీ నంబర్ 9347416178కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని తెలిపారు.

రామప్ప ఆలయాన్ని సందర్శించిన జపానీలు

వెంకటాపూర్, ఏప్రిల్ 19, (ఆంధ్రజ్యోతి): మండలం లోని సుప్రసిద్ధ రామప్ప దేవాల యాన్ని జపాన్ దేశస్థు లు శనివారం సందర్శిం చారు. ప్రధాన అర్చకులు హరీశ్ శర్మ- ఉమా శంకర్ వారిని ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్ర సాదాలు అందజేశారు. అనంతరం వారు దేవా లయ శిల్పకళా సంపదను వీక్షించి అబ్బుర పడ్డారు. గైడ్ ద్వారా ఆలయ విశిష్టతను తెలుసు కున్నారు.

అడవుల్లో ఉచ్చులు అమరిస్తే కఠిన చర్యలు

ఏటూరునాగారం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అడవుల్లో ఉచ్చులు అమరిస్తే కఠిన చర్యలు తప్పవని అటవీ శాఖ దక్షిణ రేంజ్ అధికారి అబ్దుల్ రహ్మాన్ హెచ్చరించారు. వేటగాళ్లు స్వచ్ఛందంగా తమ వద్ద ఉన్న పరికరాలు, ఉచ్చులు అప్పగిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఎలాంటి చర్యలు తీసుకోబోమని స్పష్టం చేశారు. ఏటూరునాగారం అటవీశాఖ డివిజనల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఏటూరునాగారం అభయారణ్యంలో వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా విస్తృతంగా తనిఖీ చేపట్టామని తెలిపారు. దీంతో అనేక ఉచ్చులు గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలోని రాయబంధం, ఐలాపూర్, మల్యాల, కొండాయి, కొమురంభీమ్ నగర్, రేగులగూడెం, చింతలపాడు, దొడ్ల, షాపల్లి గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి వేటగాళ్ల నుంచి బాణాలు, బరిశెలు, వంటి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ డీఆర్వో చేరుకూరు నారాయణ, డీఆర్వో ప్రహ్లద్, ఎఫ్ఎస్వో బాలాజీ, బీట్ ఆఫీసర్లు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక లారీ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

రేగొండ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి) : ఇసుక లారీ ఢీకొనడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని దమ్మన్నపేట క్రాస్ వద్ద శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకర్లపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సమ్మయ్య బైక్‌పై పరకాల వైపు వెళ్తున్న క్రమంలో దమ్మన్నపేట క్రాస్ వద్ద భూపాలపల్లి నుంచి వస్తున్న ఇసుక లారీ ఢీకొట్టింది. దీంతో లారీ చక్రాల కింద ద్విచక్రవాహనం పడిపోయింది. కొంతదూరం వరకు బైక్ సహా సమ్మయ్యను లారీ ఈడ్చుకెళ్లింది. దీంతో అతడి తీవ్రంగా గాయపడ్డాడు. బైక్ నుజ్జునుజ్జు అయ్యింది. స్థానికులు అతడిని అంబులెన్స్ ద్వారా వరంగల్‌లోని ఆస్పత్రికి తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు.

సెలవులు ప్రకటించముందే హాస్టల్‌కు తాళం



ఆశ్రమ పాఠశాలకు తాళాలు వేసి ఉన్న దృశ్యం

మహదేవపూర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి) : విద్యాశాఖ సెలవులు ప్రకటించకముందే విద్యార్థులను ఇంటికి పంపించి తాళం వేసిన ఘటన మండలంలోని కాళేశ్వరం ఆశ్రమ పాఠశాలలో వెలుగు చేసింది. విద్యాశాఖ నుంచి ఎలాంటి ఆదేశాలు రాకముందే ప్రధానోపాధ్యాయుడు స్వయంగా సెలవులు ప్రకటించుకొని విద్యార్థులను ఇంటికి పంపించి తాళాలు వేసుకోవడం చర్చనీయాంశమైంది. దీనిపై విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నారు. సెలవులు ప్రకటించక ముందే పిల్లలను బలవంతంగా ఇంటికి తరిమేయడం దారుణమని విమర్శిస్తు న్నారు. దీనిపై డీటీడీవో, ఏటీడీపీవో విచారణ జరిపి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తున్నారు.

బీఆర్‌ఎస్‌పై అభిమానం చెరిగిపోదు : వెంకటరమణారెడ్డి



పెయింటర్‌ను ప్రశ్నిస్తున్న మాజీ ఎమ్మెల్యే

రేగొండ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : బీఆర్‌ఎస్‌కు పెరుగుతున్న ఆదర ణను చూసి కాంగ్రెస్ నేతలు కుట్రలు చేస్తోందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. బీఆర్‌ఎస్ రజతోత్సవం సందర్భంగా రాయించిన వాల్ రైటింగ్‌ను చెరిపివేయడం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. వాల్ రైటింగ్‌ను చెరిపివేసిన మాత్రాన బీఆర్‌ఎస్ పట్ల ప్రజలకు ఉన్న అభిమానం చెరిగిపోదని వ్యాఖ్యానిం చారు. మండలంలోని పరకాల-భూపాలపల్లి రహదారి పక్కన ఉన్న కల్వర్టుపై బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన వాల్ రైటింగ్‌పై పెయింటర్ తెల్లని రంగును వేసి కాంగ్రెస్ వాల్ రైటింగ్ రాయడంపై వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. కొత్తపల్లిగోరి మండలంలో ఆయన శనివారం తన పర్యటనను ముగించుకొని వెళ్తున్న క్రమంలో ఆయనకు ఈ దృశ్యం కనిపించగా అక్కడ కాసేపు ఆగారు. వాల్ రైటింగ్‌ను ఎందుకు చెరిపివేయాల్సి వచ్చిందని పెయింటర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు పెరుగుతున్న ఆదరణను ఓర్వలేక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వాల్‌రైటింగ్‌ను చెరిపివేయించారని, ఇది దిక్కుమాలిన చర్య అని విమర్శించారు.

రజతోత్సవ సభ విజయవంతం చేయాలి

బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. కొత్తపల్లిగోరి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడడంతో ప్రజలు ఛీత్కరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇది ఇలాగే ఉంటే స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతో ఎన్నికలు వాయిదా వేస్తూ వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ కొత్తపల్లిగోరి మండల అధ్యక్షుడు హమీద్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కానుగంటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు నీలా నీలాంబరం, ఐలయ్య, లస్మక్క తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శిలువ విజయయాత్ర

కాటారం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి):మండలకేంద్రంలో డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ పేరిట ఘనంగా శిలువ విజయయాత్రను నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ వేడుకలను పురస్కరించుకుని ఏసుప్రభువు మరణాన్ని జయించి పునరుత్థానం చెందడాన్ని గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు మండలకేంద్రంలోని పురవీధుల గుండా విజయ యాత్రను చేపట్టారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ పాస్టర్ కమిటీ సభ్యులు పాస్టర్లు డేవిడ్ మార్క్, ఆదాం, బన్సీలాల్, ప్రకాష్, ఐజాక్, జీవరత్నం, బ్రదర్ ప్రభుదాస్, సంఘ పెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత

తాడ్వాయి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడారం, మండల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకొని ఫిర్యాదు చేసిన వారిలో తాడిశెట్టి సదానందం, గట్టు సాగరికల రెండు ఫోన్లను తాడ్వాయి పోలీసులు వెతికి శనివారం వారికి అందించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 75వేల రూపాయల విలువ గల మొబైల్ ఫోన్లను రికవరీ చేసి యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. మేడారంలో భక్తులు అధికంగా ఉన్నప్పుడు జరుగుతున్న దొంగతనాల వలన పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరీ చేస్తున్నామని అందులో భాగంగా రెండు ఫోన్లు గుర్తించి యజమానులకు అప్పగించామన్నారు.

సింగరేణికి ఉజ్వల భవిష్యత్తు

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎండీ బలరాం నాయక్

కృష్ణకాలనీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): సింగరేణికి ఉత్వల భవిష్యత్తు ఉందని ఆ సంస్థ సీఅండ్‌ఎండీ బలరాం నాయక్ అన్నారు. నైని బొగ్గు గని ప్రారంభంతో సింగరేణికి 34 ఏళ్ల భవిష్యత్తు కలుగుతుందని అన్నారు. అన్ని ఏరియాల అధికారులు, యూనియన్ నాయకులతో ఆయన శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా సింగరేణి ఇతర రాష్ట్రంలో అడుగుపెట్టడం గర్వకారణం అన్నారు. ఒడిశా రాష్ట్రం అంగూల్ జిల్లాలో నైని బొగ్గు బ్లాక్‌ను ఈనెల 16న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రారంభించారని తెలిపారు. 2016లో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కేటాయించిన ఈ బ్లాక్‌కు అనుమతులు, భూసమస్యలు, పర్యావరణ క్లీయరెన్స్ వల్ల తవ్వకాలు ఆలస్యమయ్యాయన్నారు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీసుకున్న చొరవతో మార్గం సుగమమైందన్నారు. వీరితో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహకారం కూడా బొగ్గుబ్లాక్ ఏర్పాటులో ఉందని తె లిపారు. ఇక సింగరేణి బొగ్గు గనులకు మాత్రమే కాకుండా ఇతర మినరల్ మైన్స్‌కు కూడా సంస్థ విస్తరించాలనేది లక్ష్యమన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉత్పత్తి సామర్థ్యంతో పాటు కార్మిక సంక్షేమం కూడా గణనీయంగా మెరుగుపడిందని వివరించారు. 35-40 ఏళ్ల వయోపరిమితిని పెంచడం, కార్మికులకు రూ. కోటి ప్రమాద బీమా, కాంట్రాక్టు కార్మికులకు రూ.5 వేల బోనస్, బీసీ లైజనింగ్ అధికారుల నియామకం, రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఒప్పందం, త్వరలోనే హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేపడుతున్నట్లు బలరాంనాయక్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వరరెడ్డి, ఓసీ-2 పీవో వెంకటరామిరెడ్డి, ఎస్‌వో-2 జీఎం ఎస్.కవీంద్ర, సీఎంవో ఏఐ ప్రెసిడెంట్ వెంకటరమణ, ఏజీఎం ఈఈడీ జ్యోతితో పాటు వివిధ యూనియన్ల నాయ కులు ఎం. రమేష్, జి.శ్రీనివాస్, బి. మధుకర్‌రెడ్డి, పి.రాజేందర్ పాల్గొన్నారు.

ప్లీనరీని విజయవంతం చేయాలి

కాటారం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఈనెల 21న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యాదండ్ల గట్టయ్య కోరారు. మండలకేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు ప్లీనరీ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు బొమ్మ సమ్మిరెడ్డి, జనగామ కరుణాకర్‌రావు, తాటి బాపు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగిన దంపతులు

వెంకటాపురం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల కారణంగా భార్యాభర్తలు ఇద్దరూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన మండలంలోని దానవాయిపేటలో శనివారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఇందు, రవి దంపతులు గత ఐదురోజులుగా గొడవ పడుతున్నారు. ఇదే క్రమంలో శనివారం ఉదయం కూడా ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో భర్త రవి బయటకు వెళ్లగా భార్య ఇందు ఇంట్లో ఉన్న పురుగు లమందు తాగింది. విషయం తెలుసుకున్న రవి ఇంటికి చేరుకుని అతడు కూడా పురుగుల మందు తాగాడు. గమనించిన గ్రామస్థులు వారిని వెంకటాపురం వైద్యశాలకు తరలించారు.పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యులు ములుగు ఏరియా వైద్యశాలకు రెఫర్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్లాట్ కొనిస్తానని మోసగించిన కేసులో ఒకరి అరెస్టు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్లాట్ కొనిస్తానని ఓ మహిళను మోసగించిన కేసుకలో ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని థౌజండ్ క్వార్టర్స్‌కు చెందిన ఎల్. కమలమిత్ర అనే మహిళకు ప్లాట్ కొనిస్తానని నమ్మించి కరీంనగర్ పట్టణానికి చెందిన మహ్మద్ సనావుల్లాఖాన్ అనే వ్యక్తి రెండేళ్ల కిందట రూ. 3 లక్షలు తీసుకున్నాడు. అప్పటి నుంచి ప్లాట్ కొనివ్వకపోగా తాను ఇచ్చిన డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడు. దీంతో కమలమిత్ర ఫిర్యాదు చేయడంతో అతనిపై కేస నమోదు చేసి రిమాండ్ పంపించినట్లు సీఐ తెలిపారు.

యువకుడికి రిమాండ్

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఓ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన యార అనంతు ఏడాది క్రితం ఓ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో అప్పట్లో పోక్సో కేసు నమోదు కాగా అతడు జైలుకు వెళ్లొచ్చాడు. ఆ కోపంతో అతడు బాలిక ఇంటికి వెళ్లిన ఆమెను దుర్భాషలాడుతూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసులో నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

విద్యుత్ లైన్‌పై పడ్డ వృక్షం.. నిలిచిన సరఫరా

మల్హర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొయ్యూర్ అటవీ ప్రాంతంలో నాగులమ్మ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు అగ్గి వేయడంతో అడవిలో మంటలు వ్యాపించి ఇప్ప వృక్షం కాలి విద్యుత్ లైన్లపై పడింది. దీంతో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు తాడి చర్ల, మల్లారం, పెద్దతూండ్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వృక్షం కాలి 33 కేవీ విద్యుత్ లైన్ పై పడటంతో రెండు కాసారాలు, రెండు ఇన్సులేటర్, విద్యుత్ లైన్ తెగిపోయిందని ఏఈ శేఖర్ తెలిపారు.

పారా లీగల్ వలంటీర్లు అనుసంధానకర్తలుగా పని చేయాలి

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కన్నయ్యలాల్

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పారా లీగల్ వలంటీర్లు ప్రజలకు, న్యాయ వ్యవస్థకు అనుసంధానకర్తలుగా పని చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.కన్నయ్యలాల్ అన్నారు. శనివారం ములుగులోని జిల్లాకోర్టు ఆవరణలో పారా లీగల్ వలంటీర్లకు శిక్షణ కార్యక్రమ జరిగింది. పారా లీగల్ వలంటీర్లు. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం హక్కులు, చట్టాలపై తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సౌఖ్య, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్.భిక్షపతి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.మహేందర్, న్యాయవాదులు స్వామిదాస్, సునీల్, రాజ్‌కుమార్, అశోక్, ప్రణయ్, సూర్య పాల్గొన్నారు.

బాలసదనం సందర్శన

ములుగు జిల్లా కేంద్రంలోని బాలసదనం బాలికల వసతిగృహాన్ని శనివారం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి టి.కన్నయ్య లాల్ సందర్శించారు. బాలికలకు అందుతున్న సౌకర్యాలు, వసతులు, భోజనం, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జూనియర్ సివిల్ జడ్జి జె.సౌఖ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, ప్రొటెక్షన్ ఆఫీసర్లు అరుణ, కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.